


సలీం నేటికి అయిదేండ్లనుండి జట్కా- వాలా బ్రతుకుతో కుటుంబం యీడుస్తున్నాడు. ఆవూరికి జట్కాలను తెచ్చినవాడతడే. ఈనాటికోవందపైగా అయినా జట్కాలసంఖ్య పెరిగి- సలీం బేరాన్ని అణచివేయి. సలీం రోజూ డబ్బు- తేగలుగుతున్నాడో—మానుతున్నాడో! తెచ్చినది గుఱ్ఱానికైనా వులవల కొనటాన్కి సరిపోదు, ఇక నింటికి కొఱతే. భార్యా, పిల్లలూ, తనూ, మలమల మాడడమే- వున్నపాటి జీవంకూడా—ఆ పంచ భూతాల దయవలననేనని వూహించాలి.

ముంచుకు వస్తూన్న-నేటిసరికివచ్చిన—కాటుకానికి సలీం మనస్సు అతీ ఆరాటంగా నమస్తులు సమర్పిస్తునే వుంది. కుటుంబ పోషణా సమస్య అతనికో అగమ్యమైన అడవిదారిగా తోచేది. పగలల్లా జట్కాస్టాండ్ వద్దకూచుని వలవల ఏడుస్తూ, ఆనీళ్ళధారలతో కంఠాన్ని చల్లార్చుకునేవాడు! విచార భారంవలన నిద్ర వచ్చేది నడిమధ్యాహ్నానికి. తిరిగీ రెండు మూడు గంటల కాలానికి తెలివివచ్చేది.

ఈ నిద్రఅనే మిషబెట్టి సలీం, తన కష్టాల్ని కొంతకాలమైనా మరిచేటట్టు చేస్తున్నాడనే సిద్ధాంతం చేయకతప్పదు. అందుకతడు దైవానికి కృతజ్ఞుడే.

ఓరోజు సలీం అలానే ఆలోచిస్తున్నాడు జీవితంగురించి. ఆకాశని సూర్య ప్రకాశంతో అతీ కాంతివంతంగా వున్నదే కాని, తన దుర్భర భావిగూర్చి ఆలోచిస్తూంటే అడ్డుపడిన నల్లని తెరవలన ఆకాశమేకాదు, ప్రతీఅవకాశమూ నల్లగనే కనుపించి, పైబడపోయే శక్తిలా కనుపించినదేమో! ఆ ఆకాశమువైపు చూడడం మానేశాడు.

మీరు మదరాసు వస్తే?
సౌకర్యమైన నివాస భోజనాలకి
హోటల్ సెలెక్ట్‌కి
దయచెయ్యండి!!
మంచం, బల్లలు, ఉన్న విశాలమైన గదులు, ఆరోగ్యంగా ఉండే ఏర్పాట్లు. ఉచితమైన చార్జీలతో చక్కని సేవ, సౌకర్యాలు.
అడ్రస్:
హోటల్ సెలెక్ట్
9, లింగిచెట్టి వీధి,
(పారీస్ కార్నర్ బస్‌స్టాండు వద్ద)
జి. టి., మదరాసు.

దినకరుడు నెత్తిమీదనెక్కి దిక్కులన్నింటిని ఒక్కకంటితో చూస్తున్నాడు. వూరిలో ప్రతిగడియారం పన్నెండుసార్లు పలికాయి. ఎండవేడికి భరించలేక నీడవైపు పరుగులుపెట్టని పురుగులేదు. జట్కాని, గుఱ్ఱాన్ని చెట్టునీడనుంచి, జట్కా అడుగున సలీం కూచుని, ఏమో ఆలోచిస్తున్నాడు. జట్కా వుండడవల్ల తనకో భారమే కాని మరేంకాదు. ఈ రెండింటిని అమ్మివేస్తే పూర్తిగా పస్తుపడుకున్న కన్న కొంతకాలం వరకైనా నిర్విచారంగా వుంటుందనుకున్నాడు. బండ్ల రెండుచక్రాలవైపు చూచి, భార్యా పిల్లలపై వున్నజ్ఞాపకము తెచ్చుకుని యేడిచాడు. గుఱ్ఱంవైపుకుచూసి, తన ప్రాణముపై తనకున్న అభిమానాన్ని—కాదు అమృతరుచిని—అరిగించుకుంటూ యేడిచాడు. జట్కా అడుగున కూచుని అలా యేడుస్తూనే వున్నాడు.

అదే సమయానికి నిత్యమూ ఆవరించే నిద్రాదేవత ఆవరించింది అతడ్ని. ఆకలికంటే ఓర్వగలిగాడే కాని, సలీం, నిద్రకాగలేకపోయాడు. జట్కాలోనున్న చింకి గోనెతీసి పరచుకుని, చేతిని క్రిందనుంచుకుని, కళ్లుమూశాడు. ఆ సమయంలో తన

**1. QROSAL క్రోసాల్**

ఉబ్బసము, క్షయ, పడిశెము, దగ్గు, గొంతుకట్టుట, మొదలగు అన్ని విధములైన దగ్గులకు అమోఘ ఔషధం.

**2. UTERONA ★ యుటిరోనా**

స్త్రీలకు ఏర్పడే సూతకవ్యాధి, కడుపునొప్పి, కడుపులో అవస్థ, గర్భం నిలవకుండావుండుట, అకాల బహిష్టు, మొదలైన వ్యాధులను పోగొట్టి, పుత్రసంతానాన్ని యివ్వగల అద్భుత టానిక్.

**3. SONAL ★ సోనాల్**

కత్తికోత, ఆడుసుపుండ్లు, కురుపులు, కాలడంవల్ల కలిగేపుండ్లు కర్పాని, తీట, మొదలగు అన్నివిధములైన చర్మవ్యాధులను నివారించు గొప్పఔషధం.

**Mfg By: BHARATH DRUG HOUSE.**

Agents:

T. N. C. నాగలింగంపిళ్లై & సన్స్,

మందుల షాపు :: మధుర.

వారో— తనెచ్చటనున్నాడో—సలీంకి తెలియదు. కలిమి లేములతో తన కేంపనీ లేదేమో!......ప్రపంచ కాన్నంతటినీ నిలబెట్టి తాను నిద్రపోయాడు.

తిరిగి మూడుగంటలు కొట్టేసరికి సలీం మేలుకున్నాడు. వడలు అలసివుంది, నీరసమైన హృదయంలో దహించుకుపోతూంది. వేడినిట్టూర్పు వదులుతూ లేచి కూచుని కళ్ళు నులుముకుని-లేవబోయాడు. జట్కా ముందుకువాలివుండడవల్ల ఫెడీమని తలపై బల్ల తగిలి, బొణిపకట్టింది. ఆ దెబ్బకు ముఖం జుమ్మన్నది—ఆ దెబ్బతో కూచుని రెండుకళ్ళు గట్టిగా మూశాడు సలీం. మరో అరగంటకు తెలివిరాగానే ముందుకు చూశాడు సలీం. జట్కానుకట్టివున్న గుర్రం కనబడలేదు. చుట్టుపట్ల జాడలేదు. ఎవరెత్తుకుపోయారో? సలీం ప్రాణాలెగిరిపోతా యనుకున్నాడు. కళ్ళనుండి కారుతూన్నవి నీళ్ళుకాక రక్తమేమో ననుకున్నాడు. ముసలివయస్సు ముంచుకొస్తూంటే, దరిచేరుతూన్న కష్టాల నెలా కాచుకోడమో సలీంకి అర్థంకాలేదు. జట్కావాలాగా బ్రతుకు ఆరంభించకపోతే ఈ కష్టం తప్పివుండునేమో! అదృష్టాన్ని తప్పడంతరమా?

For Colour Blocks and Halftone Blocks ★

PHONE No:
4133

Consult

RAVI PROCESS

TRI-COLOUR HALFTONE BLOCK MACKERS

156 BROADWAY :: MADRAS.

ఇక మరో క్షణానికి ప్రాణం పోతూందేమో! పోయినా బాగుండును! సలీంకిక ప్రపంచమంతా—అదోవిధమైన అసహ్యంగా వుంది.

లేనిబలం తెచ్చుకుని జట్కా పట్టేల మధ్య నిలుచున్నాడు, ఇప్పుడు సలీం ఒక ముసలిగుఱ్ఱం. తనకెవడూ జట్కావాలా లేడు. అతడే గుఱ్ఱం, అతడే జట్కావాలా.

భార్యాపిల్లల్ని చూస్తేనేగాని— ప్రాణం పోతుందేమోననుకుని సలీం జట్కాను యీడవడం మొదలెట్టాడు. అతడికది బారమనుపించలేదు. జట్కా పల్లానికి దిగింది. సలీం యీడవ నక్కరలేకుండా చక్రాలు గిరగిరతిరుగుతున్నాయి. ఆవేగం అంతవరకు యెక్కువయింది. సలీం మనస్సింకా వేగంగా పరుగెత్తింది. చక్రాలు కనుపించడంలేదు. వేగానికి మనస్సూ, వొళ్లు, తనకే కనుపించకుండా పోయాయి. సలీంకి కావిలో కాలు, మనస్సులో అధైర్యం, మెలిపడిముందుకు త్రుళ్ళాడు సలీం. బుర్ర బ్రద్దలయింది. పగ్గలు విడతీసింది జట్కా-చక్రం. ద్వారం తెరుచుటతోనే ప్రాణాలెగిరిపోయాయి. సలీం—రక్తమయమైన—కట్టిరోడ్డుమీద మిగిలింది, జట్కావాలా లేనిజట్కా. సలీం కుటుంబమొచ్చి యేడుస్తుంటే—పులకవు-పలకవు.





జంబూ అండ్ కంపెనీ

షార్కు లివర్ ఆయిల్

ఆరోగ్యమునుగూర్చు మంచి టానిక్

ఎ. డి. విటమినులు కలది

కెమిస్టులు అందరివద్ద దొరకును

మ్యానుఫాక్చరర్సు

జంబూ & కంపెనీ,

త్యాగరాయనగర్ :: మద్రాసు.